


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 14-08-2022 సంపుటి : 03 సంచిక : 312 పేజీలు : 4 వెల : రూ 3-00


## మిమ్మల్ని కలుసుకోవాలని అప్పుడే అనుకున్నాను..!

### కామన్వెల్త్ బృందంతో మాట్లాడిన ప్రధాని



దిల్లీ: ఇటీవల ముగిసిన కామన్వెల్త్ క్రీడల్లో భారత ఆటగాళ్లు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.61 పతకాలు దేశానికి అందించి.. భారత్‌ను నాలుగో స్థానంలో నిలిపిన క్రీడా బృందం శనివారం ప్రధాని మోదీని కలుసుకుంది. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో వారితో ముచ్చటించారు. వారు సాధించిన విజయాలను కొనియాడారు. అలాగే చెస్ ఒలింపియాడ్ నిర్వహణ గురించి ప్రస్తావించారు.'మీ షెడ్యూల్‌లో వెసులుబాటు చేసుకొని నా కుటుంబసభ్యుల్లా మీరంతా నన్ను కలుసుకున్నందుకు సంతోషంగా ఉంది. మీతో మాట్లాడుతున్నందుకు.. మిగతా భారతీయుల వలే నేను చాలా గర్వపడుతున్నాను. మన దేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవాన్ని జరుపుకొంటున్న వేళ.. మీ కృషితో క్రీడల్లో దేశం రెండు విజయాలను నమోదు చేసింది. మొదటిసారి చెస్ ఒలింపియాడ్‌కు ఆతిథ్యం ఇవ్వడంతో పాటుగా.. కామన్వెల్త్ క్రీడల్లో చరిత్రాత్మక ప్రదర్శన చేసింది. చెస్ ఒలింపియాడ్ విజయవంతంగా నిర్వహించడమే కాకుండా.. ఆ ఈవెంట్‌లో అత్యుత్తమ ఆటతీరు కనబర్చింది. దీనిలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికీ.. పతకాలు సాధించిన వారికి నా అభినందనలు''కామన్వెల్త్ క్రీడల ప్రారంభానికి ముందు నేను మీకొక మాట చెప్పాను. మీరు తిరిగి వచ్చాక అంతా కలిసి విజయోత్సవం జరుపుకొందామ న్నాను. మీరు విజయంతో తిరిగి వస్తారని నేను నమ్మాను. బిజీగా ఉన్నా.. మిమ్మల్ని కలుసుకోవాలని అనుకున్నాను. క్రితంసారితో పోలిస్తే.. నాలుగు కొత్త క్రీడల్లో విజయానికి బాటలు వేశాం. లాన్ బౌల్స్ నుంచి అథ్లెటిక్స్ వరకూ అపూర్వ ప్రదర్శన చేశాం. యువత కొత్త క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడానికి ఈ విజయాలు దోహదం చేస్తాయి. ఈ దిశగా మన పనితీరును మెరుగుపర్చుకోవాల్సి ఉంది' అని మోదీ సూచించారు. బర్మింగ్‌హామ్ వేదికగా ఈ ఏడాది జులై 28 నుంచి ఆగస్టు 8 వరకు కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. ఇందులో భారత్ 61 పతకాలు సాధించి.. నాలుగో స్థానంలో నిలిచింది. 22 బంగారు, 16 వెండి, 23 కాంస్య పతకాలను సాధించింది.

## ఏపీ ఉద్యోగులకు గుడ్ న్యూస్..

### ఇక, ఆరోగ్యశ్రీ తరహాలోనే ఈహెచ్ఎస్



ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ తరహాలోనే ఈహెచ్ఎస్ కూడా వర్తింపజేయనున్నట్లు వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ సర్కారు శుభవార్త చెప్పింది. ఆరోగ్యశ్రీ తరహాలోనే ప్రభుత్వ ఉద్యోగుల ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) కార్డులపై ఇతర రాష్ట్రాల్లోనూ వైద్య సేవల కోసం అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, ఈహెచ్ఎస్ కింద ఇప్పటి వరకు కవర్ కాని 565 వైద్య విధానాలను ఉద్యోగులకు వర్తింపజేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇక, ఈహెచ్ఎస్ ద్వారా వైద్యం చేసిన బిల్లులను ఆరోగ్యశ్రీ తరహాలోనే 21 రోజుల్లోనే ఆటో డెబిట్ స్కీమ్ ద్వారా చెల్లింపులకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఇతర రాష్ట్రాల్లో ఈహెచ్ఎస్ కార్డుపై వైద్య సేవలు పొందేందుకు వీలుగా అనుమతి ఇచ్చింది. మరోవైపు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఈహెచ్ఎస్ కార్డుల సమన్వయానికి ఆరోగ్య మిత్రలకు ఆదేశాలు జారీ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.కాగా, ఇటీవలే ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన మంత్రుల కమిటీ సమావేశం అనంతరం ఉద్యోగులకు సంబంధించిన ఈహెచ్ఎస్‌పై ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు ధన్యవాదాలు తెలిపాయి. మరోవైపు ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేసిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మరో ఏడాది పాటు పొడిగించేందుకు వీలుగా త్వరలోనే ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశముందని తెలుస్తోంది.

## గోరంట్ల వ్యవహారంపై జగన్ స్పందించాల్సిందే: రఘురామకృష్ణరాజు

ఎంపీ గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియోపై ప్రతిపక్షాల దాడి ప్రభుత్వంపై కొనసాగుతూనే ఉంది. ఆ వీడియో ఒరిజినలేనని, అందులో ఎలాంటి మార్ఫింగ్ జరగలేదని తెలుగుదేశం నాయకులు బలంగా వాదిస్తున్నారు. సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణరాజు కూడా ఎంపీ గోరంట్ల విషయంపై స్పందించారు. పార్టీని కాపాడుకోవాలనుకుంటే గోరంట్లపై చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. గోరంట్ల వ్యవహారంపై సీఎం జగన్ స్పందించకపోతే కుదరదని, మహిళల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని, ఫలితంగా అది పార్టీకి నష్టమని పేర్కొన్నారు. ఇప్పటికైనా గోరంట్ల వ్యవహారంపై జగన్ చర్యలు తీసుకోకపోతే..వైసీపీకి ఒక్క మహిళ కూడా ఓటు వేయరని పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్యను డైవర్ట్ చేయడానికి ఆ వీడియో: కొడాలి నాని

కృష్ణాజిల్లా: హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికార పక్షం, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎంపీ గోరంట్లపై తక్షణం చర్యలు తీసుకోవాలని టీడీపీ డిమాండ్ చేస్తుంటే.. వైసీపీ నేతలు అది మార్ఫింగ్ వీడియో అని, టీడీపీ వాళ్లే కావాలని వీడియో లీక్ చేశారని ఆరోపిస్తున్నారు. మాజీ మంత్రి కొడాలి నాని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. "టీడీపీ నేతలకు దమ్ముంటే మాధవ్ అసలు వీడియో బయటపెట్టాలి. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె ఆత్మహత్యను డైవర్ట్ చేయడానికి ఎంపీ మాధవ్ మార్ఫింగ్ వీడియోను టీడీపీ ప్రచారంలోకి తెచ్చింది. వైసీపీ తల, టీడీపీ బాడీతో ఎడిటింగ్ చేసిన వీడియోను రికార్డు చేసి, దాన్ని అమెరికాలోని ల్యాబ్‌కు పంపితే లాభమేంటి? ఐ టీడీపీ, లోకేష్, చంద్రబాబు ఆధ్వర్యంలోనే ఎంపీ మాధవ్ వీడియోను ఎడిట్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి జాతీయ జెండా ఎగురవేసే అర్హత లేదని టీడీపీ నేతల వ్యాఖ్యలపై కొడాలి నాని మండిపడ్డారు. అల్లూరి, సుభాష్ చంద్రబోస్‌లాగా వ్యవస్థలపై జగన్ ఒక్కడే పోరాడుతున్నారని చెప్పారు.



## ఎంపీ మాధవ్ వైరల్ వీడియో ఒరిజినలే: టీడీపీ నేత పట్టాభి



విజయవాడ: సోషల్ మీడియాలో వైరల్ అయిన వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ వీడియో ఒరిజినలే అని టీడీపీ నేత పట్టాభి తెలిపారు. ఈ వీడియోను అమెరికాలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరిశీలించగా.. వైరల్ అయిన వీడియోనే పక్కా ఒరిజనల్‌ది అని నివేదిక ఇచ్చారని ఆయన వెల్లడించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో అమెరికా ఫోరెన్సిక్ రిపోర్టను చదివి వినిపించారు. అనంతపురం ఎస్పీపై ఒత్తిళ్లు తీసుకొచ్చి అలా చెప్పించినట్లుగా తాము భావిస్తున్నామన్నారు.ఎంపీ గోరంట్ల మాధవ్ వైరల్ వీడియో ఫేక్ కాదని, అదే ఒరిజినల్ అని అమెరికాలోని ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదించిందని పట్టాభి చెప్పారు. అమెరికాలో ఉంటున్న తన సోదరుడి ద్వారా ఈ వీడియోను జిమ్ స్టేఫర్డ్ ఫోరెన్సిక్ ఎగ్జామినర్, ఎక్లిప్స్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించి రిపోర్ట్ తెప్పించినట్లు తెలిపారు. ఈ నెల 9 న వీడియోను ల్యాబ్‌కు పంపగా.. నాలుగు రోజుల్లోనే తమకు రిపోర్ట్ అందిందన్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియో గోరంట్ల మాధవ్‌దే అని పేర్కొన్నారు.ఎలాంటి ఫోరెన్సిక్ రిపోర్ట్ లేకుండానే అనంతపురం ఎస్పీ ఫకీరప్ప.. గోరంట్ల మాధవ్‌కు క్లీన్‌చిట్ ఎలా ఇస్తారని పట్టాభి ప్రశ్నించారు. వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపకుండానే ఎడిటింగ్ చేసిందీ, మార్ఫింగ్ చేసిందీ ఎలా తెలుస్తుందన్నారు. అమెరికా నుంచి తెప్పించిన ఫోరెన్సిక్ రిపోర్టును పోలీసులు, ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు. ఎంపీపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఈ రిపోర్ట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. ఎంపీ స్థాయిలోని వ్యక్తి తప్పు చేస్తే శిక్షించాల్సింది పోయి వెనకేసుకు రావడం ఏంటని మండిపడ్డారు. దీనిపై ముఖ్యమంత్రి జగన్, ఏపీ సర్కార్ సమాధానమివ్వాలని పట్టాభి డిమాండ్ చేశారు.

వెనకేసుకు రావడం సిగ్గుచేటు : వంగలపూడి అనిత

ఇదే మీడియా సమావేశంలో టీడీపీ మరో నేత వంగలపూడి అనిత కూడా మాట్లాడారు. అమెరికా ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చినందున ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. గోరంట్ల మాధవ్‌ను ఎంపీ అనడానికి సిగ్గుగా అనిపిస్తుందన్నారు. ఈ వీడియోను మసిబూసి మారేడుకాయ చేయాలనుకున్నారని ఆరోపించారు. వీడియోను అడ్డుపెట్టుకుని కుల రాజకీయాలు చేయాలనుకున్నారని, ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. ఇంత జరుగుతున్నా మాధవ్‌ను వైసీపీ మహిళా మంత్రులు వెనకేసుకు వస్తున్నారని, ఇది మహిళా సమాజానికే సిగ్గుచేటు అని అభివర్ణించారు. అమెరికా రిపోర్ట్ ఆధారంగా మాధవ్‌పై చర్యలు తీసుకునే దమ్ముందా అని జగన్ సర్కార్‌ను ప్రశ్నించారు.

## ఏపీలో ఐదుగురు ఐఏఎస్ అధికారుల బదిలీలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ఐదుగురు సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. కృష్ణా, గోదావరి కాలువల పారిశుద్ధ్య మిషన్‌కు కమిషనర్‌గా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ కాటమనేని భాస్కర్‌ను పాఠశాలల మౌలిక వసతుల కమిషనర్ గా బదిలీ చేశారు. సాంకేతిక విద్య శాఖ డైరెక్టరుగా నాగరాణిని, జౌళి, చేనేత శాఖ కమిషనర్ గా ఎం.ఎం. నాయక్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మికి సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సర్వ శిక్షాభియాన్ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టరుగా శ్రీనివాసరావుకు బాధ్యతల అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీ ప్రభుత్వం నిద్రపోతుందా ? : చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని రోడ్లపై గుంతల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నా ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం నిద్రపోతుందని విమర్శించారు. ప్రమాదాల తర్వాతైనా మేలుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈనెల 4న విశాఖ వాసి సుబ్బారావు గుంత కారణంగా మరణించగా అతడి కుటుంబ సభ్యులే సొంత ఖర్చులతో ఆ గుంతను పూడ్చడం ప్రభుత్వా?నికి సిగ్గుచేటని అన్నారు.సుబ్బారావుకు జరిగిన రోడ్డు ప్రమాద స్థలం వద్ద ఈనెల 6న మరో వ్యక్తి అదే గుంతలో పడి గాయపడ్డాడని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ నాయకులకు అధికారమిచ్చి, పన్నుల రూపంలో డబ్బులు కట్టి చివరకు చేయాల్సిన పని కూడా ప్రజలే చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.



## సోనియాకు మళ్లీ పాజిటివ్..

### ఐసోలేషన్‌లో కాంగ్రెస్ అధినేత్రి

దిల్లీ: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మరోసారి కరోనా బారిన పడ్డారు. ఆమెకు కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయ్యిందని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ తెలిపారు.ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ప్రస్తుతం ఆమె ఐసోలేషన్‌లో ఉన్నట్లు శనివారం ఆయన ట్వీట్ చేశారు. సోనియా గాంధీ కుమార్తె, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సైతం ఇటీవలే కొవిడ్ బారిన పడిన సంగతి తెలిసిందే.సోనియా గాంధీ కొవిడ్ బారిన పడడం ఇటీవల కాలంలో ఇది రెండోసారి. జూన్‌లో ఆమెకు కొవిడ్ నిర్ధారణ అయ్యింది. దీంతో కొవిడ్ అనంతర సమస్యలతో అదే నెల 12వ తేదీ దిల్లీలోని సర్‌గంగా రామ్ ఆస్పత్రిలో చేరారు. జూన్ 20న కోలుకుని డిశ్చార్జి అయ్యారు. రెండు నెలలు తిరగకముందే మరోసారి కొవిడ్ బారిన పడడం గమనార్హం.



## నల్లగొండ అభివృద్ధికి రూ.233 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం



హైదరాబాద్ ,: నల్లగొండ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.233.82 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 44 జారీచేసింది. ఈ నిధులతో పానగల్లు, పచ్చల సోమేశ్వర దేవాలయాలకు మహర్దశ రానుంది. నల్లగొండ ఐటీ పార్కు నుంచి ఉదయ సముద్రానికి అప్రోచ్ రోడ్డు నిర్మించనున్నారు.అదేవిధంగా నీలగిరి పట్టణంలో కళాభారతి నిర్మాణానికి ప్రభుత్వం రూ.90.61 కోట్లు కేటాయించింది. జిల్లా కేంద్రంలో శాశ్వత హెలీపాడ్ నిర్మాణానికి కూడా నిధులు విడుదల చేసింది. దీంతో నల్లగొండ సుందరీకరణకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లయింది. కాగా, పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఇప్పటికే అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

ఆదివారం 14-08-2022

## మారని జాతీయ పార్టీల వైఖరి

జాతీయ పార్టీలకు ఓ రోగముంటది. కేంద్రంలో అధికారం చేజిక్కగానే దేశంలో ఉన్న రాష్ట్రాలన్నీ తమ పార్టీ పాలన లోకి రావాలని దురాలోచనతో పడతాయి. ఇతర పార్టీ పాలకులను పరాయి వ్యక్తులుగా, పాలనకు వారికి హక్కు లేనట్టుగానే వ్యవహరిస్తాయి. 1957లో కేరళ మొదటి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన సీపీఐ నేత నంబూద్రిపాద్ పాలనకు, ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి అక్కడ కమ్యూనిస్టుల పాలనను ముందుకు సాగనీయలేదు. రెండేళ్లకే అల్లర్ల సాకుతో నెహ్రూ ప్రభుత్వం కేరళలో రాష్ట్రపతి పాలన తెచ్చి ప్రజా తీర్పునే పక్కన పెట్టింది.కమ్యూనిస్టులంటే ఓర్వలేనితనమే ఆ అధికార దుర్వినియోగానికి మరో మూలమైంది.తెలుగుదేశం పార్టీ అధినేతగా ఎన్టీ రామారావు 1983లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన ఏడాదికే గవర్నర్ రాంలాల్‌ను పాచికలా వాడుకొని ఇందిరమ్మ ఎన్టీఆర్‌ను దింపేసి భంగపడింది. రామారావు చికిత్స నిమిత్తం విదేశాలలో ఉన్నవేళ బలనిరూపణ లేకుండానే మరొకరిని సీఎం సీట్లో కూర్చోబెట్టడం అతి నీచమైన 'కేంద్ర'రాజకీయ ప్రక్రియ.అహంకారం, కన్నుకుట్టు ఇలాంటి కుచ్చితాలకు బీజం వేస్తుంది. ఈ విద్యలో భారతీయ జనతా పార్టీ నాలుగు ఆకులు ఎక్కువే చదివింది అనవచ్చు.బీజేపీ కాకుండా దేశంలో ప్రాంతీయ లేదా ఇతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలను ఎలాగైనా పడగొట్టి తన ఖాతాలో వేసుకోవడానికి అది ఎలాంటి ప్రయత్నమైనా చేస్తుందని గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా సాగుతున్న రాజకీయ పన్నాగాలను చూస్తే అర్థమవుతుంది. ఎన్నికలలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాకపోతే అది బీజేపీ పిడికిట్లోకి వెళ్లిపోవడం జరుగుతోంది. మెజారిటీకి దగ్గరలో ఉన్న పార్టీల ఎమ్మెల్యేలను రకరకాల ప్రణాళికలతో తమవైపు తిప్పుకొని పాలనను కైవసం చేసుకుంటోంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో తీరైన పన్నాగం రచించి దేశ రాజకీయ చరిత్రలోనే పార్టీ ఫిరాయింపులకు కొత్త రూట్లు కనుగొంటోంది. సగం మందైనా ఫిరాయించనిదే చట్టప్రకారం అది పార్టీ అతిక్రమణ కిందికి వస్తుంది, శాసనసభ్యత్వం ఊడిపోతుంది.ఫిరాయింపుతో సాధ్యం కానందున అవసరమున్న సంఖ్య మేరకు 15 మంది సభ్యులతో రాజీనామా చేయించి కర్ణాటకలో కుమారస్వామి ప్రభుత్వాన్ని కూల్చడం ఎవరికీ తట్టని సరికొత్త ఆలోచనగా నిలుస్తుంది. బీజేపీ ఈ చాతుర్యాన్ని కర్ణాటక రాష్ట్రంలో ప్రదర్శించి పాలనను కైవసం చేసుకుంది. మధ్యప్రదేశ్‌లో 2018లో కాంగ్రెస్ టికెట్టుపై గెలిచిన 22 మంది ఎమ్మెల్యేల రాజీనామా తంత్రంతో కమలనాథ్ మూణ్ణెల్ల పాలనను ముగించి శివరాజ్ చౌహాన్‌ను తిరిగి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. తమకు మెజారిటీ లేకపోతే తమకన్నా ఎక్కువ సభ్యులున్న పార్టీ నుంచి కొందరిని రాజీనామా చేయించి తమదే అధిక సభ్యులున్న పార్టీ అని పాలనకు సిద్ధమవడం జరుగుతోంది.మధ్యప్రదేశ్‌లో ఈ తతంగమంతా జ్యోతిరాదిత్య సింధియా ముందుండి నడిపించాడు. దానికి ప్రతిఫలంగా 2019లో ఎంపీగా గెలువని ఆయన రాజ్యసభ సభ్యుడై ఇప్పుడు కేంద్రంలో మంత్రి పదవి లో కూచున్నాడు.మహారాష్ట్రలో శివసేన నుంచి 40 మంది ఎమ్మెల్యేలను ఆకర్షించి సంకీర్ణ ప్రభుత్వాన్ని దించివేసింది. 2020 రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అదే పార్టీకి చెందిన యువ ఎంపీ సచిన్ పైలెట్‌తో కొంత కథ నడిపింది. చివరకు రాహుల్, ప్రియాంక బుజ్జగింపులతో సచిన్ మెత్తబడడంతో జైసల్మేర్ హోటల్‌లో పార్టీ మారడానికి సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యేలు వెనక్కి వచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల దాకా ఆగకుండా మధ్యలోనే విపక్ష ప్రభుత్వాలను దింపి తమ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం 2019 నుంచి బీజేపీ ముఖ్య కార్యక్రమంగా మారిపోయింది. దీని వలన రాష్ట్రాలలో సజావుగా సాగవలసిన పాలనా కుంటపడుతోంది. బొటాబొటి మెజారిటీతో ఏర్పడిన ప్రభుత్వాలు బీజేపీ దెబ్బకు తట్టుకోలేకపోతున్నాయి.సంకీర్ణ ప్రభుత్వాల దృష్టి అంతా పాలన వైపు కాకుండా ఎన్నాళ్లు పాలనలో ఉంటామో అన్న బెంగతోనే గడుస్తోంది.ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు లాంటి పూర్తీ మెజారిటీ ప్రభుత్వాలను కూడా కేంద్రం ప్రశాంతంగా ఉండనీయడం లేదు. ఎమ్మెల్యేలపై ఈడీ, సీబీఐ దాడులతో వాటికీ నిద్ర పట్టకుండా చేస్తోంది. రాజకీయాల్లో నేరగాళ్లను ఏరివేయడం అత్యవసరమే కానీ రాజకీయ కక్ష, లబ్ధి కోసం బీజేపీ పాలన లేని రాష్ట్రాలపై ఇవి విరుచుకుపడడం వివక్ష కిందికే వస్తుంది. మన దేశంలో ప్రజాప్రతినిధులను ఒక రాష్ట్రంలో నిజాయితీపరులని, ఇంకో రాష్ట్రంలో అవినీతిపరులని విభజించలేము. ఎన్నికల అఫిడవిట్ పరిశీలిస్తే నేరారోపణలు ఉన్నవాళ్లు అన్ని పార్టీలలో, అన్ని రాష్ట్రాలలో కనిపిస్తారు. నేరం, అవినీతి, రాజకీయం తోబుట్టువుల్లా ఉన్న కాలంలో ఒక నేరగాన్ని మరో నేరగాడు వేటాడడమే నేటి పాలనగా భావించాలి. బీజేపీలో చేరే దాకా విచారణ, నిఘా సంస్థలు కొరడాతో వెంటాడి శరణు జొచ్చాక కేసును పక్కన పెట్టడం ఆ పార్టీ రాజనీతిలో ఒకటి. రాష్ట్రపతి ఎన్నికలలో బీజేపీకి అనుకూలంగా కొన్ని విపక్షాలు నడుచుకున్నాయి. వాటిలో వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్, వైఎస్సార్సీపీ, ఝార్ఖండ్ ముక్తి మోర్చా కూడా ఉన్నాయి. కత్తులు దూసుకున్న ఉద్ధవ్ శివసేన, టీడీపీ సైతం బీజేపీకి తోడు నిలిచాయి. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, టీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ, కమ్యూనిస్టులు బహిరంగ మద్దతునిచ్చారు. అందువల్ల తెలంగాణ, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ ప్రభుత్వాలు బీజేపీ డేగ కన్ను కింద బతుకక తప్పదు. తెలంగాణ విషయానికొస్తే గతంలో బీజేపీ ఇక్కడ ప్రజల మద్దతు లేని ఒక సాధారణ పార్టీ. 2014 లో అయిదు అసెంబ్లీ స్థానాలలో గెలిచినా 2018లో కేవలం ఒకే స్థానానికి పరిమితమైంది.రెండోసారి అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన టీఆర్ఎస్‌కు, తర్వాత ఆరు నెలలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఊహించని దెబ్బ తగిలింది. తెలంగాణాలో నాలుగు ఎంపీ సీట్లు గెలవడంతో బీజేపీకి ఎన్నడూ లేని కొత్త ఊపు వచ్చింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్‌గా కొనసాగుతూ 2014,2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బండి సంజయ్ కుమార్ ఊహించని రీతిలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నిక కావడంతో కాలక్రమంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రమే మారిపోయిందనవచ్చు. దానికి తోడుగా పదేళ్లకు పైగా క్రియాశీలంగా పనిచేస్తున్న ఎం. రఘునందన్ రావును చిన్న కారణంగా సస్పెండ్ చేసి టీఆర్ఎస్ దుబ్బాకను బీజేపీకి అప్పగించింది. ఇక హుజురాబాద్ సంగతి అందరికి తెలిసిందే. మోసినవారందరిది టీఆర్ఎస్ జెండా అన్న మాటని జీర్ణించుకోలేక 'ఈటల'ను పోగొట్టుకొని బీజేపీని మరింత బలోపేతం చేసింది. లేని శత్రువులను తెచ్చుకొని కేసీఆర్ పెంచి పోషించినట్లయింది

# వైసీపీలో కుమ్ములాటలు



గుంటూరు, ఆగస్టు 13,గుంటూరులో వైసీపీ నేతలు ఎక్కువగా ఉండటంతో పార్టీలో గ్రూపు రాజకీయాలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. గుంటూరులో దాదాపు పదిమంది నేతలు కీలకంగా ఉన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలైన మోదుగుల వేణుగోపాలరెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేగా టీడీపీ నుంచి గెలిచి జగన్‌కు జై కొట్టిన మద్దాళి గిరిధర్, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌లు వైసీపీలో నేతలుగా చలామణి అవుతున్నారు. వీరితోపాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత గుంటూరులోనే నివాసం. ప్రస్తుతం ఆమె గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షురాలిగా ఉన్నారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి కూడా గుంటూరు వైసీపీ పాలిటిక్స్ లో కీలకపాత్ర పోషిస్తున్నారు.ఐతే?వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదట్లో అంతా బాగానే ఉంది. అంతా కలిసిమెలిసినట్లు కనిపించేవారు. తర్వాత నెమ్మదిగా ఒకరి మీద మరొకరికి ఆధిపత్యపోరు మొదలైంది. గుంటూరు వైసీపీలో మొదటినుంచి అప్పిరెడ్డి కీలక నేతగా ఉన్నారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి రావడంతో కీలకంగా మారారు. తర్వాత గుంటూరు పశ్చిమ నుంచి టీడీపీ తరపున పోటీ చేసి గెలిచిన మద్దాళి గిరిధర్‌ను వైసీపీలోకి తీసుకురావడంలో అప్పిరెడ్డి పాత్ర ఉంది. దీంతో గిరిధర్..మేయర్ మనోహర్?అప్పిరెడ్డి గ్రూపుగా చలామణి అవుతున్నారు. మద్దాళి గిరిధర్ వైసీపీలో చేరడం ఆయన మీద పోటీ చేసి ఓడిన చంద్రగిరి ఏసురత్నంకు ఇష్టంలేదని?దీంతో చంద్రగిరి ఏసురత్నం పైకి కలిసి ఉన్నా అప్పిరెడ్డి, మద్దాళి గిరిధర్‌తో విబేధాలు కొనసాగిస్తున్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఇక గుంటూరు ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలైన మోదుగుల వేణుగోపాలరెడ్డికి కూడా అప్పిరెడ్డితో విబేధాలున్నాయట.గుంటూరులో అధికారుల పోస్టింగ్ విషయంలో ఇద్దరి మధ్య విబేధాలు కొనసాగాయట. మోదుగుల ఓ అధికారికి రికమండేషన్ చేస్తే..అప్పిరెడ్డి ఇంకో అధికారికి సిఫారసు చేశారట. ఇటీవల వైసీపీ ప్లీనరీలో మోదుగుల, అప్పిరెడ్డి చేసిన కామెంట్లు ఇద్దరి మధ్యా విబేధాలున్నాయన్న విషయాన్ని బట్టబయలు చేసింది.గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫాకు కూడా నియోజకవర్గంలో అసమ్మతి మొదలయ్యిందట. ముస్తఫా సామాజికవర్గానికి చెందిన షౌకత్ కూతురు సజీల కార్పొరేటర్‌గా గెలిచి? డిప్యూటీ మేయర్‌గా ఎంపికయ్యారు. దీంతో అప్పటి నుంచి ముస్తఫా షౌకత్‌ల మధ్య ఆధిపత్యపోరు సాగుతున్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల క్రితం గుంటూరు నెహ్రూనగర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముస్తఫా.. సజీలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతీ కార్యక్రమంలో తనకు పోటీగా వస్తున్నావంటూ ఆమెపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తనను కాదని నియోజకవర్గంలో ఏమీ చెయ్యలేవని కూడా మాట్లాడినట్లు పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే తీరుపై పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.మొదట్లో గుంటూరు కార్పొరేషన్‌లో వైసీపీ నేతలు అంతా ఒకటిగా కనిపించినా తర్వాత విభేదాలు మొదలయ్యాయట. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబుకు మొదటి నుంచి మంత్రి అంబటి రాంబాబు అనుచరుడిగా ముద్ర ఉంది. దీనికితోడు మేయర్ కావటితో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబుకు పొసగడం లేదని మరో ప్రచారం ఉంది. అందుకే డైమండ్‌బాబు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష నేతలా మాట్లాడతారని వైసీపీలో టాక్. ఇక మరో డిప్యూటీ మేయర్ షేక్ సజీల కూడా ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మోదుగుల వర్గీయురాలిగా ముద్రపడ్డారు. దీంతో కార్పొరేషన్‌లో ఏం చెయ్యాలన్నా అధికారులు ముగ్గురు నేతల మధ్య విబేధాలతో నలిగిపోతున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది.మొత్తానికి?పైకి అంతా బాగున్నట్లే కనిపిస్తున్నా లోపల మాత్రం ఆధిపత్యంకోసం గుంటూరు వైసీపీ నేతలు గ్రూపు పాలిటిక్స్ నడిపిస్తున్నారట. మరి ఈ విబేధాలు ఎక్కడికి దారితీస్తాయో చూడాల్సిందే.

# పాపం..రోజా



తిరుపతి, ఆగస్టు 13, మంత్రి రోజాకు కొత్త సమస్య వచ్చి పడిందట. అది కూడా అధినేత వల్లే ఆ సమస్య వచ్చిపడిందని సమాచారం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ నియోజకవర్గాల్లోని స్థానిక నాయకులతో బేటీ అయ్యే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చూట్టారు సీఎం జగన్. జయాపజయాలతో నిమిత్తం లేకుండా పార్టీ కోసం తొలి నుంచి పనిచేస్తున్న కార్యకర్తలకు, స్థానిక నాయకుల మధ్య సయోధ్య తగ్గుతోందనే ప్రచారం ఊపందుకుంటోంది. ఈ ప్రచారంలో వాస్తవాలను తెలుసుకొని అవసరమైన నష్ట నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు సామాన్య కార్యకర్తలకు తానున్నాననే ధీమాను ఇవ్వాలని భావిస్తున్నారట అధినేత. వివిధ శాసనసభ నియోజకవర్గాల వారీగా పార్టీ కోసం పనిచేసేవారితో, స్థానికంగా కీలక పదవులలో కొనసాగుతున్న వారితోనూ ముఖాముఖి మాట్లాడి వాస్తవాలను తెలుసుకునేందుకు కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.ఇక?అందులో బాగంగానే తొలి భేటీ కార్యక్రమానికి చిత్తూరు జిల్లాకు చెందిన కుప్పం నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు జగన్. ఇప్పటికే వాళ్ళతో భేటి అయ్యారు. ఇప్పుడు నియోజకవర్గం ఏంటనే చర్చ నేతల్లో మొదలైందట. ముఖ్యంగా మంత్రి రోజాకు ఈ టెన్షన్ ఎక్కువైందని టాక్. అసలే గ్రూపులకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది నగరి నియోజకవర్గం. ఇక్కడి నుంచి నేతలు అందరినీ అధినేత జగన్ వద్దకు ఎలా తీసుకొని వెళ్లాలని తెగ టెన్షన్ పడుతోందట రోజా వర్గం.2014, 2019 ఎన్నికల్లో విజయం సాధించిన నియోజకవర్గంలో పార్టీలోని గ్రూపు గోల రోజాకు పెద్దగా తలనొప్పిగా మారిందట. పంచాయతీ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు ఎప్పుడూ ఏదో ఒక రచ్చ అక్కడ జరగాల్సిందే. రోజా ప్రత్యర్థి వర్గం సమావేశం ఏర్పాటు చేసుకుందట. రోజా మంత్రి అయ్యాక వ్యతిరేక వర్గం దూకుడు తగ్గలేదు. నగరి ప్లీనరీకి అందరూ డుమ్మా కొట్టారు. రోజా సైతం వారిని పిలవలేదు. తాజాగా గ్రానైట్ గొడవ తారాస్థాయికి చేరింది. ఇలాంటి సమయంలో అధినేత నియోజకవర్గాల మీటింగ్‌కు ఎలా వెళ్లాలో అనే ఆలోచన రోజాను తెగ ఇబ్బంది పెడుతోందని సమాచారం. వ్యతిరేక వర్గానికి చెప్పాలా?చెప్పకుండా వెళ్ళాలా?అలా వెళితే జగన్ ఏం అంటారోనని టెన్షన్‌లో ఉన్నారట. వ్యతిరేక వర్గం సైతం రోజా మీటింగ్‌కు పిలవకపోతే ఏం చేయాలన్నదానిపై యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారట.కెకె కుమార్, రెడ్డివారి చక్రపాణిరెడ్డి,అమ్ములు సహా అందరూ కీలక నేతలే కావడంతో వీరిని వదిలేసి అమరావతికి వెళితే పరిస్థితి ఏంటనే డైలామాలో ఉన్నారట మంత్రి రోజా. మీటింగ్ కోసం ముందస్తుగా వడమాలిపేటలోని కొద్దిమంది నేతలతో సమావేశమైన రోజాకు షాక్ ఇచ్చారట అక్కడి నేతలు. ఆమె ముందే ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారట. చివరికి మాటమాటా పెరిగి కొట్టుకునే స్థాయిలో గొడవ జరిగిందనే ప్రచారం సాగుతోంది. దీంతో అధినేత దగ్గర జరిగే సమావేశంలోనూ ఇలానే జరిగితే ఇక అంతే సంగతి అని రోజా వర్గంలో హాట్‌హాట్‌గా టాక్ నడుస్తోందట.అధినేత జగన్ ముందుకు ఎవర్ని తీసుకెళ్లాలనే దానిపై రోజా తేల్చుకోలేకపోతున్నారట. తన నియోజకవర్గం వంతు ఎప్పుడు వస్తుందో ఏమో కానీ..ఈ వర్గాలు..ఆ వర్గాల్లోని కొందరు తన మీదే పడటంతో ఆమె కంగారు పడుతున్నారట. గిట్టని వారిని పక్కనపెట్టి..వదిలేసి వెళ్తే ఏం కొంప మునుగుతుందోననే భయంతో ఓ పక్క..ఇంకో పక్క తీసుకెళ్తే జగన్ ముందు తన చిట్టా విప్పితే ఏం అవుతుందోననే బెంగ మంత్రిని వేధిస్తోందట.ఇన్నాళ్లూ ఒక లెక్క.. జరగబోయే మీటింగు ఓ లెక్క అన్నట్లుగా పరిస్థితి మారింది. మంత్రి రోజా ఏం చేస్తారన్నదే ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

# టమాటా రైతులకు బాసట



తిరుపతి, ఆగస్టు 13, ధర లేక సతమతమవుతున్న టమాటా రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. నాణ్యమైన టమాటానే కాదు.. కాస్త వినియోగానికి పనికొచ్చేలా ఉన్న టమాటాను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతుకు అండగా నిలవాలని సంకల్పించింది. మరోవైపు టమాటా ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వాహకుల సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద మిగిలి ఉన్న టమాటా నిల్వలను కొనుగోలు చేయించేలా చర్యలు చేపట్టింది.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మార్కెటింగ్‌శాఖ కమిషనర్ పి.ఎస్.ప్రద్యుమ్న, రైతుబజార్ల సీఈవో బి.శ్రీనివాసరావుతో పాటు అన్నమయ్య, చిత్తూరు, అనంతపురం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. టమాటా రైతులను ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సల్లహాలు ఇచ్చారు. ఇలాంటి సందర్భంలో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని చెప్పారు.రైతులెవరైనా తమవద్ద టమాటా నిల్వలున్నాయి, కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదంటూ ఆర్బీకేకు సమాచారం ఇస్తే వెంటనే స్పందించి వారిని ఆదుకునేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్వాలిటీ ఎలా ఉన్నా సరే వినియోగానికి పనికి వస్తాయని భావిస్తే కొనుగోలు చేయాలని ఆదేశించారు. అన్నమయ్య, చిత్తూరు, అనంతపురం జిల్లాల పరిధిలోని వివిధ మార్కెట్లకు 51,661 క్వింటాళ్ల టమాటా రాగా, ధర పతనం కాకుండా మార్కెటింగ్‌శాఖ దగ్గరుండి పర్యవేక్షించింది.ఫలితంగా నాణ్యమైన టమాటాకు సైజును బట్టి కిలో రూ.12 నుంచి రూ.20 వరకు ధర లభించింది. మినిమమ్ క్వాలిటీ రకానికి కిలో రూ.6 నుంచి రూ.15 వరకు, మధ్యస్థ రకానికి కిలో రూ.10 నుంచి రూ.18 వరకు ధర లభించింది. మరోవైపు ఆయా జిల్లాల పరిధిలో తమ వద్ద నిల్వలున్నాయి, కొనేందుకు ఎవరూ ముందుకు రావడం లేదంటూ రైతులు అందించిన సమాచారం మేరకు ఆర్బీకేల ద్వారా సుమారు 300 క్వింటాళ్ల టమాటాను కిలో రూ.11 చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసింది.ఈ టమాటాను గుంటూరు, విజయవాడ రైతుబజార్లకు తరలించింది. మరోవైపు అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో రైతుల వద్ద ఉన్న టమాటా నిల్వలను కొనుగోలు చేసేలా చిత్తూరు జిల్లాలో ఉన్న టమాటా ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వాహకులతో సమావేశమై వారిని ఒప్పించింది. ఇలా సుమారు 500 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# మంగళగిరిపై ఫోకస్

విజయవాడ, ఆగస్టు 13, వైసీపీ అధినేత వైఎస్ జగన్ టీడీపీలో ఆపరేషన్ ప్రారంభించినట్లే కనపడుతుంది. పార్టీ కీలక నేతలను టీడీపీకి దూరం చే?సే ప్రక్రియ మొదలుపెట్టారు. తొలుత మంగళగిరిలో మెయిన్ వికెట్ ను పడగొట్టేశారు. వచ్చే ఎన్నికల్లోనూ నారా లోకేష్ ను ఓడించడమే జగన్ టాస్క్ గా పెట్టుకున్నట్లు కనపడుతుంది. ఒకవైపు కుప్పంపై ఫోకస్ పెడుతూనే మరో వైపు చంద్రబాబు తనయుడు లోకేష్ పోటీ చేయనున్న మంగళగిరి నియోజకవర్గంపై కూడా దృష్టి పెట్టారు. తాజాగా టీడీపీ నుంచి గంజి చిరంజీవి పార్టీ నుంచి బయటకు రావడమే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. కుప్పంలో స్థానిక సంస్థలన్నింటిలో విజయం సాధించేలా చేసి చంద్రబాబును అటు వైపునకు పరుగులు తీయించారు. ఇప్పుడు నారా లోకేష్ వంతయింది. ఎప్పటి నుంచో మంగళగిరిపై జగన్ ఫోకస్ పెట్టారు. రాజధాని అమరావతికి దగ్గరగా ఉన్న నియోజకవర్గం కావడంతో ఆయన కళ్లన్నీ దానిపైనే ఉన్నట్లు కనపడుతుంది. మంగళగిరి టౌన్ లో యాభై వేల మంది వరకూ పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన ఓటర్లున్నారు. వీరు ఎటువైపు మొగ్గు చూపితే వారిదే విజయం అవుతుంది. తాడేపల్లి మండలంలో రెడ్డి సామాజికవర్గం ఎక్కువ. పద్మశాలిలను తమ వైపునకు తిప్పుకుంటే మరోసారి లోకేష్ ను సులువుగా ఓడించవచ్చన్న వ్యూహంలో జగన్ ఉన్నారు. పద్మశాలి నేత చిల్లపల్లి మోహన్ రావుకు ఆప్కో ఛైర్మన్ పదవి జగన్ ఇచ్చారు. ఇక అదే సామాజికవర్గానికి చెందిన మురుగుడు హన్మంతరావుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఇది అప్పట్లో ఎవరూ ఊహించను కూడా లేదు. చేనేత సామాజికవర్గానికి చెందిన మురుగుడు హన్మంతరావుకు పదవి ఇవ్వడంతో కొంత పద్మశాలిలను జగన్ తన వైపునకు తిప్పుకున్నారు. ఇక తాజాగా గంజి చిరంజీవి టీడీపీకి రాజీనామా చేశారు. ఆయన ఏ పార్టీలో చేరతారన్నది సస్పెన్స్ అయినా చివరకు వైసీపీ తీర్థం పుచ్చుకుంటున్నారన్న టాక్ నడుస్తుంది.. వచ్చే ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డి పోటీ చేయడం కష్టమే. ఆయన గత ఎన్నికలలోనే తాను పోటీ చేయనని జగన్ కు నేరుగా చెప్పారు. చివరి నిమిషంలో ఆళ్ల మనసు మార్చుకుని బరిలోకి దిగారు. 2014 ఎన్నికలలో ఆళ్ల రామకృష్ణారెడ్డిపైన టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన గంజి చిరంజీవి కేవలం 14 ఓట్లతోనే ఓటమి పాలయ్యారు. ఆయనను పార్టీలోకి తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో ఆళ్ల పోటీకి సుముఖత వ్యక్తం చేయకపోయినా గంజి చిరంజీవి స్ట్రాంగ్ కాండిడేట్ వైసీపీకి అవుతారు. అందుకే గంజి చిరంజీవిని త్వరలోనే వైసీపీలో చేర్చుకుని ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా ఇచ్చే అవకాశాలున్నాయి. మొత్తం మీద జగన్ ఆపరేషన్ మంగళగిరిని జగన్ ప్రారంభించినట్లే కనపడుతుంది.

# వైసీపీలో సర్వే జోష్

విజయవాడ, ఆగస్టు 13, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీదే విజయం అని ఇండియా టుడే సర్వే వెల్లడించింది. ఇండియా టుడే సర్వే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో ఏపీలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి 18 పార్లమెంటు స్థానాలు, టీడీపీకి ఏడు స్థానాలు దక్కుతాయని సర్వే తేల్చి చెప్పింది. ఆగస్టు ఎడిషన్ మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ నిర్వహించామని ఇండియా టుడే స్పష్టం చేసింది. గత నెలలో ఇండియా టీవీ కూడా సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి 19 స్థానాలు, టీడీపీకి ఆరు స్థానాలు లభిస్తాయని చెప్పాయి. 126 స్థానాల వరకూ... పార్లమెంటు స్థానాలలో ఉన్న నియోజకవర్గాలను బట్టి చూస్తే ఇండియా టీవీ సర్వేలో 133 అసెంబ్లీ స్థానాలు, ఇండియా టుడే సర్వే ప్రకారం 126 అసెంబ్లీ స్థానాలు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైసీపీకి వస్తాయిన తేల్చింది. దీంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని తేలింది. రెండు సంస్థలు విడివిడిగా రెండు నెలల్లో చేసిన సర్వేల్లో వైసీపీయే అగ్రస్థానంలో ఉండటం విశేషం. టగ్ ఆఫ్ వార్.... ఇక తెలంగాణలో కూడా ఇండియా టుడే సర్వే నిర్వహించింది. అధికార టీఆర్ఎస్ పార్టీకి ఎనిమిది పార్లమెంటు స్థానాలు, భారతీయ జనతాపార్టీకి 6 స్థానాలు లభిస్తాయని తేల్చింది. అంటే గత ఎన్నికల కంటే బీజేపీకి మరో రెండు పార్లమెంటు స్థానాలు పెరుగుతాయన్న మాట. ఇక కాంగ్రెస్ మూడు స్థానాలకే పరిమిత మవుతుంది. తెలంగాణలో పార్లమెంటు స్థానాల ప్రకారం అంచనా వేస్తే టగ్ ఆఫ్ వార్ గానే ఉందని చెప్పాలి. ఇండియా సర్వే ప్రకారం టీఆర్ఎస్ కు 54 స్థానాలకే పరిమితమయ్యే అవకాశాలున్నాయి. అధికార టీఆర్ఎస్ కూడా మ్యాజిక్ ఫిగర్ చేరుకునే అవకాశం లేదని పిస్తుంది. మళ్లీ మోదీకే జై..... జాతీయ స్థాయిలో మాత్రం మోదీకి ఎదురులేదని ఇండియా టుడే సర్వే తేల్చింది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, కోవిడ్, పెట్రోలు ధరల పెరుగుదల వంటివి ఏమాత్రం ప్రభావం చూపడం లేదని ఈ సర్వేలో తేలింది. మోదీ అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ముందంజలో ఉన్నారు. దేశ వ్యాప్తంగా 53 శాతం మంది తిరిగి ప్రధాని మోదీ కావాలని కోరుకుంటున్నారు. కేవలం 9 శాతం మాత్రమే రాహుల్ కావాలని ఆకాంక్షించారు. ఏడు శాతం మంది మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కు అండగా నిలిచారు. జాతీయ స్థాయిలోనూ, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీల వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నది ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో స్పష్టమయింది.

## పరిశ్రమల ప్రారంభానికి అంతా రెడీ

విశాఖపట్టణం, ఆగస్టు 13,విశాఖపట్నం సమీపంలోని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఈ నెల 16న మూడు భారీ పరిశ్రమల్లో ఉత్పత్తి ప్రారంభంతోపాటు మరో 13 పరిశ్రమలకు భూమి పూజ జరగనుంది. ఈమేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఏర్పాట్లు చేస్తోంది.జపాన్‌కు చెందిన యకహోమా గ్రూపునకు చెందిన ఏటీసీ టైర్ల తయారీ కంపెనీతో పాటు ఫార్మా, ఇథనాల్ యూనిట్లు ఉత్పత్తికి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏటీసీ టైర్ల యూనిట్‌ను 16న ప్రారంభించనున్నారు. ఇదే సందర్భంలో మిగతా రెండు యూనిట్లలో ఉత్పత్తితోపాటు మిగతా పరిశ్రమల భూమిపూజకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు తెలిపారు. ఏటీసీ టైర్స్ రూ.2,350 కోట్లతో హాఫ్ హైవే టైర్ల తయారీ పరిశ్రమను అచ్యుతాపురం సెజ్‌లో ఏర్పాటు చేసింది. సుమారు రూ.1,152 కోట్ల పెట్టుబడులతో తొలిదశ యూనిట్ వాణిజ్యపరంగా ఉత్పత్తికి సిద్ధమైంది. అలాగే రూ.60 కోట్లతో ఫార్మాసూటికల్, రూ.84 కోట్లతో బయోఫ్యూయల్ ప్లాంట్ కూడా నిర్మాణం పూర్తి చేసుకొని ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయి. ఈ మూడు యూనిట్ల ద్వారా రూ.1,295.39 కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి రావడంతో పాటు 1,974 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఇదే సెజ్‌లో ఏర్పాటవుతున్న వివిధ రంగాలకు చెందిన మరో 13 యూనిట్ల ద్వారా రూ.1,132.34 కోట్ల విలువైన పెట్టుబడులు వస్తున్నాయి. 3,686 మందికి ఉపాధి లభించనుంది.

# సముద్రాన్ని తలపిస్తున్న నదులు

విజయవాడ, రాజమండ్రి, ఆగస్టు 13, నదీ పరివాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరి, ఉప నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎన్నడూ లేని రీతిలో ఈ ఏడాది జూలై రెండో వారంలోనే గోదావరికి భారీ వరదలు వచ్చాయి. గోదావరి, ఉప నదుల వరద ఉధృతికి ప్రాజెక్టులన్నీ నిండిపోవడంతో గేట్లు ఎత్తేశారు. సాధారణంగా గోదావరిలో భద్రాచలం నుంచి ధవళేశ్వరం బ్యారేజ్ వరకు ఎప్పుడూ నీళ్లు ఉంటాయి. దాంతో ఈ ప్రాంతాన్నే అఖండ గోదావరిగా పిలుస్తారు. ప్రస్తుతం గోదావరి జన్మించే ప్రాంతమైన మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ నుంచి.. సముద్రంలో కలిసే ప్రాంతమైన డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది వరకు భారీ వరద ప్రవాహంతో అఖండ గోదావరి మహా సముద్రాన్ని తలపిస్తోంది. గోదావరి బేసిన్‌లో అన్ని ప్రాజెక్టుల గేట్లు ఎత్తేయడం చరిత్రలో ఇదే తొలిసారని నీటి పారుదల రంగ నిపుణులు చెబుతున్నారు. 1,465 కిలోమీటర్ల మేర ప్రవహించే గోదావరికి ప్రవర, పూర్ణ, మంజీర, పెన్‌గంగ, వార్ధా, ప్రాణహిత, మానేరు, ఇంద్రావతి, శబరి ప్రధాన ఉప నదులు. ఈ నదీ పరివాహక ప్రాంతం 3,12,812 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించింది. గంగా నది తర్వాత దేశంలో అతి పెద్ద నది గోదావరి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఈ ఏడాది గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చింది. జైక్వాడ్ నుంచి బాబ్లీలో అంతర్భాగమైన 11 బ్యారేజీ గేట్లను మహారాష్ట్ర సర్కార్ ఎత్తేసి.. దిగువకు వరద నీటిని విడుదల చేస్తోంది. వాటికి సింగూరు, నిజాంసాగర్ నుంచి విడుదల చేస్తున్న మంజీర ప్రవాహం తోడవుతుండటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద స్థిరంగా కొనసాగుతోంది. అక్కడి నుంచి వదులుతున్న వరదకు కడెం వాగు వరద



తోడవడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తిన గేట్లను ఇప్పటిదాకా దించలేదు. దానికి దిగువన కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన సుందిళ్ల, అన్నారం గేట్లు ఎత్తేసి.. దిగువకు వదిలేస్తున్నారు. వాటికి ప్రాణహిత, మిడ్ మానేరు, లోయర్ మానేరు నుంచి వస్తున్న వరద తోడవడంతో మేడిగడ్డ బ్యారేజీ గేట్లు పూర్తిగా ఎత్తేశారు. అక్కడి నుంచి ఇంద్రావతి జలాలు తోడవడంతో తుపాకులగూడెం, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తేశారు. జూలై 8న పోలవరం ప్రాజెక్టు 48 గేట్లు, ధవళేశ్వరం బ్యారేజ్ 175 గేట్లను ఎత్తేశారు. ఇప్పటిదాకా వాటిని దించలేదంటే గోదావరి వరద ఉధృతి ఇట్టే తెలుస్తోంది. భద్రాచలం నుంచి భారీ వరద వస్తుండటం.. వాటికి శబరి ప్రవాహం తోడవుతుండటంతో పోలవరం ప్రాజెక్టు వద్ద అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టులోకి వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తూ.. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద 34.050 మీటర్లకు నీటి మట్టం చేరుకుంది. ప్రాజెక్టులోకి 11.65 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండటంతో అంతే స్థాయిలో దిగువకు వదిలేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజ్‌లోకి 14,13,191 క్యూసెక్కులు చేరుతుండగా.. గోదావరి డెల్టాకు 7,200 క్యూసెక్కులు విడుదల చేస్తూ మిగులుగా ఉన్న 14,05,991 క్యూసెక్కులను సముద్రంలోకి వదలేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 14.60 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. కృష్ణా పరీవాహక ప్రాంతం(బేసిన్)లో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. కృష్ణా ప్రధాన పాయపై ఆల్మట్టి నుంచి ప్రకాశం బ్యారేజ్ దాకా అన్ని ప్రాజెక్టుల్లో నీటి నిల్వ గరిష్ఠ స్థాయికి చేరుకోవడం, ఎగువ నుంచి భారీగా ప్రవాహం వస్తుండటంతో గేట్లు ఎత్తేశారు. ప్రధాన ఉపనది తుంగభద్రపై కర్ణాటకలోని భద్ర, సింగటలూరు బ్యారేజ్, తుంగభద్ర డ్యామ్, ఆంధ్రప్రదేశ్‌లోని సుంకేశు ల బ్యారేజ్ గేట్లు ఎత్తేశారు. మరో ఉప నది బీమాపై మహారాష్ట్రలోని ఉ జ్జయిని ప్రాజెక్టులో నీటి నిల్వ గరిష్ట స్థాయికి చేరుకోవడంతో ఒకటి రెండు రోజుల్లో గేట్లు ఎత్తివేయనున్నారు. ఉప నదులైన ఘటప్రభ, మలప్రభలపై కర్ణాటకలో ఉన్న ప్రాజెక్టులు, వేదవతిపై కర్ణాటకలోని వాణివిలాసాగర్, ఆంధ్రప్రదేశ్‌లోని భైరవానితిప్ప ప్రాజెక్టులు నిండిపోయాయి. మూసీ నదిపై హైదరాబాద్‌లోని జంట జలాశయాలు, మూసీ రిజర్వాయర్ నిండిపోయాయి. పాలేరుపై ఉన్న పాలేరు రిజర్వాయర్ కూడా నిండింది. కృష్ణా బేసిన్‌లో మొత్తం ప్రాజెక్టులన్నీ నిండిపోవడంతో వాటి గేట్లు ఎత్తివేయడం చరిత్రలో ఇదే తొలిసారని అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు, బంగాళాఖాతంలో అల్పపీడనాల ప్రభావంతో బేసిన్ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, ఉప నదులు ఉరకలెత్తుతుండటంతో ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి.

## ఉప్పు రైతులకు కాసులు

ఒంగోలు, ఆగస్టు 13 ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉప్పురైతుల దశ తిరిగింది. వాతావరణం పూర్తిగా అనుకూలించడంతో ఉప్పుసాగు జోరుగా సాగుతోంది. ధరలు సైతం ఊహించని విధంగా పెరగడంతో తెల్ల బంగారం కాసుల వర్షం కురిపిస్తోంది. మూడు నాలుగేళ్ల కిందట 75 కేజీల బస్తా ధర కేవలం రూ. 70 మాత్రమే ఉండేది. ప్రస్తుతం రూ. 300 పలుకుతోంది. యాభై ఏళ్లలో ఇంత ధర ఎప్పుడూ లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రలకు ఇక్కడ నుంచి పెద్ద ఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చినగంజాం, కనపర్తి, పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి వంచాయతీల్లోని కొఠారుల్లో సుమారు 4 వేల ఎకరాల్లో ఉప్పు సాగవుతోంది. వర్షాకాలం మినహా మిగిలిన కాలాల్లో దాదాపు 9 నెలల పాటు ఉప్పు సాగు చేస్తారు. ప్రతి నెల సుమారు 20 వేల టన్నుల వరకు ఉప్పు ఉత్పత్తి అవుతోంది. సుమారు 7 వేలకు పైగా ఉప్పు రైతులు, 10 వేలకు పైగా కూలీలకు ఉపాధి పొందుతున్నారు.ప్రస్తుతం ఉప్పు ధర నాణ్యతను బట్టి 75 కేజీల బస్తా రూ.300 వరకు పలుకుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.270 పలికింది. ఇదే అత్యధిక ధర అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా..ఇప్పుడు ధరలు మరింత పెరిగాయి. ఈ ఏడాది తమిళనాడులో అధిక వర్షాలతో ఉప్పు ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. దీంతో తమిళనాడు వ్యాపారులు రాష్ట్రానికి రావడంతో ఏప్రిల్‌లో ధరలు బాగా పెరిగాయి. మూడు నాలుగేళ్ల కిందట 75 కేజీల బస్తా రూ.75 లకు కూడా ధర రాని దుస్థితి. దీంతో చాలా మంది ఉప్పు రైతులు సాగుకు సెలవు ప్రకటిద్దామనుకున్నారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో ధరలు పెరుగుతూ వచ్చాయి. ప్రస్తుతం గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ధర రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్రంతో పాటు, తెలంగాణ, మహారాష్ట్ర ఉప్పు సరఫరా అవుతోంది

## ధరలు తగ్గించాలని టీడీపీ ధర్నా

విజయవాడ పెరిగిన నిత్యావసరాలు , గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని కోరుతూ ధర్నా చౌక్ లో టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా పాల్గోన్నారు. బోండా ఉమా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విధానాల వల్ల ప్రజలు బ్రతుకే భారం గా మారిపోయింది.గత ప్రభుత్వ హాయం లో ప్రజలు సంతోషం గా బ్రతికేవారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని రేట్లు పెరిగిపోయాయి. ఎందుకు పెరిగాయి ఈ ధరలన్ని. ఎన్నికల ముందు చెప్పిన ధరల స్థిరీకరణ నిధిని తీసుకు వస్తామన్న జగన్ ఏం చేస్తున్నారు. రాష్ట్రం లో పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క ధరలు పెరిగిపోయి మరోపక్క నిత్యవసర వస్తువులు రేట్లు పెరిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 40000 వేల కోట్ల మేర ప్రజల మీద విద్యుత్ పేరుతో భారాలు మోపారు. పసి వాళ్లు తాగే పాల మీద కూడా పన్ను వేస్తున్నారని అన్నారు.పేద వాడి జీవితాలు తలకిందులు అయిపోయాయి. ఏ జీవితాలు బాగుపడతాయి అని పేద వాడు ఓటు వేశాడో ఆ పేద వాడి నడ్డి విరగగొడుతున్నారు. వైసీపీ ది అసమర్థ పాలన.ఇప్పటికైనా ప్రజల మీద భారాలను తగ్గించాలి. ప్రజా సమస్యల పై టిడిపి ప్రభుత్వం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

# పులస ధరలు అధరహో...



రాజమండ్రి, ఆగస్టు 13 గోదావరి పరివాహక ప్రాంతంలో పులసలు సందడి చేస్తుంటాయి. ఆస్ట్రేలియా తీర ప్రాంతం నుంచి బంగాళాఖాతంలోకి వచ్చి గోదావరి ఎర్రనీటిలో ప్రవేశించే పులసలంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రేజ్.. పుస్తెలు అమ్మైనా పులస తినాలనే నానుడిని నిజం చేస్తూ ధరలోనూ అధరహో అనిపిస్తాయి. ఏడాదికి రెండు మూడు నెలలు మాత్రమే లభించే పులసలను వేలు ఖర్చు చేసి కొంటారు చేపల ప్రియులు. గోదావరికి వరద నీరు వచ్చినప్పటి నుంచి ఇంచుమించుగా జూలై నెలలో ప్రారంభమై సెప్టెంబర్ వరకూ పులసలు దొరుకుతుంటాయి. సిద్ధాంతం నుంచి ప్రారంభమై మల్లేశ్వరం, ఖండవల్లి, తీపర్రు, పెండ్యాల, గౌతమి నదిలో జొన్నాడ, ఆలమూరు, చెముడులంక, కేదారిలంక ప్రాంతాల్లో అధికంగా జాలర్లకు పులసలు చిక్కుతుంటాయి. సాధారణంగా బ్రతికి ఉన్న పులసలు దొరకడం కష్టం. వలకు చిక్కగానే పులసలు చనిపోతుంటాయి. గోదావరి తీరం జాతీయ రహదారిలో ఉండడంతో ఈ ప్రాంతంలో ఎక్కువగా అమ్మకాలు సాగిస్తుంటారు. గోదావరికి వరదనీరు పోటెత్తడంతో పులసలు దొరకడం ప్రారంభమయ్యాయి. అరకొరగా దొరుకుతున్న పులసల ధరలు అధికంగానే ఉన్నాయి. సామాన్య కుటుంబాలు పులస కొనాలంటే కష్టమే. కేజీ పులసలు రూ.2000 నుంచి రూ.6000 వరకూ అమ్ముతున్నారు. సాధారణంగా పులస దొరకాలంటే కష్టమైనే పనే. దీంతో ఇలసల్ని అమ్మేస్తుంటారు. తెలియని వారు వీటినే పులసలుగా భావించి కొంటుంటారు. గోదావరికి వరద నీరు ముందుగానే రావడంతో ఈ ఏడాది పులసలు ఎక్కువ కాలం దొరికే అవకాశం ఉందని జాలర్లు అంటున్నారు. ఒడిశా సముద్ర తీరంలో విరివిగా లభించే ఇలసలను తక్కువ ధరకు తీసుకొచ్చి పులసలుగా అమ్ముతుంటారు. వీటి మధ్య తేడాను గుర్తించడం కష్టసాధ్యం. నిజమైన పులస ఎర్రనీటి ప్రయాణం చేయడంతో.. శరీరంపై ఎర్రటి చాయలు వెండి రంగు ధగధగలు ఉంటాయి. ఇలసలు తెలుపుగా కనిపిస్తాయి. ఆస్టేలియా, థాయ్‌లాండ్ సముద్ర ప్రాంతాల్లో హిల్సా ఇలీషాగా పిలిచే ఈ చేప సంతానోత్పత్తి కోసం సుదూర ప్రాంతాల నుంచి ఈదుకొని బంగాళాఖాతం చేరుకుంటుంది. గోదావరి, సముద్రం కలిసే ప్రాంతానికి చేరుకొని ఎర్రనీటిలో ప్రయాణిస్తూ గుడ్లను పెడుతుంది. గోదావరి ఎర్రనీటిలో ప్రవేశించినప్పుడు పులసగా పిలుస్తారు. పులసలను ఉన్నతాధికారులకు, బాస్‌లకు గిఫ్ట్‌లుగా పంపుతారు. గోదావరి పరిసర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాలకు వీటిని పంపుతుంటారు. పులస పులుసు తయారీ కూడా ప్రత్యేకమే. ఇతర చేపల్లాగా వండకూడదు. మట్టి కుండలో పులసను వండాలి. ముళ్లు అధికంగా ఉండడంతో ప్రత్యేకంగా వీటిని వండుతుంటారు. ముందుగా చేపముక్కలకు వెన్న, ఆముదం పూసి కొంత సమయం పాటు ఉంచి వీటిని పిడకలు, లేదా కట్టెల పొయ్యి పై తక్కువ మంటపై ఎక్కువ సమయం వండాలి. ఆవకాయ ఊట, వంకాయ, బెండకాయ వంటి వాటిని వేసి వండుతారు. మర్నాడు తింటే దీని రుచి అమోఘంగా ఉంటుందని చేప ప్రియుల చెబుతుంటారు.

## సాహస పురస్కారానికి నాగేంద్ర ఎంపిక

కడప సాహసోపేతంగా వ్యవహ రించి ప్రాణాలు కాపాడిన వారిని ప్రోత్సహిస్తూ 'అన్ సంగ్ హీరోస్' పేరిట వి.ఐ.టి (వెల్లూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, అమరావతి) నిర్వాహకులు ప్రతి ఏటా అవార్డులు అందచేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా నుండి స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ బి.నాగేంద్ర (ఎంఆర్ పిసి 2232) అవార్డుకు నామినీగా ఎంపిక కావడం పట్ల జిల్లా ఎస్.పికే.కే.ఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద ఎంపికైన ముగ్గురు నామినీల్లో జిల్లాకు చెందిన స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ ఉండటం అభినందనీయమన్నారు. వివరాల్లోకెళితే.. గత ఏడాది నవంబర్ లో ఆర్.కే వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపాగ్ని నది వంతెనపై వరద నీటిలో అద్దాలమర్రి కి చెందిన 14 మంది గ్రామస్థులు చిక్కుకుపోయారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసు సిబ్బందిలో ఎస్.ఐ వాహన డ్రైవర్ గా విధుల్లో ఉన్న నాగేంద్ర సమయ స్ఫూర్తితో పాటు సాహసోపేతంగా తాడు సాయంతో గ్రామస్థులను ఒక్కొక్కరినీ సురక్షిత ప్రాంతానికి చేర్చి గ్రామస్థుల, పోలీసు ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మక వి.ఐ.టి 'అన్ సంగ్ హీరోస్' అవార్డుకు నామినీగా ఎంపిక కావడం పట్ల తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 15 న నిర్వహించే కార్యక్రమం లో అవార్డు గ్రహీతలను వి.ఐ.టి నిర్వాహకులు ప్రకటించనున్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

విజయవాడ విజయవాడ కనకదుర్గా ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం నాడు పూర్ణాహుతిలో ముగిసాయి. ఇంద్రకీలాద్రి ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిసాయి. మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించాం. ఏడాది పొడుగునా తెలిసీ తెలియక చేసిన తప్పిదాలకు ప్రాయశ్చిత్తంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తాం. ఆలయం లోని అన్ని దేవతామూర్తులకు ధరింప చేసిన పవిత్రాలను మనం ధరిస్తే మంచి జరుగుతుందని పూర్వీకుల విశ్వాసం. పవిత్రోత్సవాలు నిర్వహించడం వల్ల అమ్మవారి కరుణాకటాక్షాలు భక్తులపై ఉంటాయని అన్నారు.

## ప్రతిభ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అజాధిక అమృత మహోత్సవం వేడుకలు

వీరుల త్యాగం మరువలేనిది

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

కరస్పాండెంట్ దూద్ భాష

కౌతాళం తల్లి దండ్రులను. పుట్టిన భూమిని మరువ కూడదని వీరుల త్యాగ మూర్తులను మరవకూడదని ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని ప్రతిభ పబ్లిక్ హైస్కూలు కరస్పాండెంట్ దూద్ బాష పేర్కొన్నారు. శనివారం ప్రతిభ పబ్లిక్ హైస్కూలు అధ్వర్యంలో, కరస్పాండెంట్ దూద్ బాష పర్యవేక్షణలో ఘనంగా జరిగిన ఆజాధిక కా అమృత్ మహోత్సవము వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతిభ పబ్లిక్ హైస్కూలు నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లి త్యాగ మూర్తులను వేష ధారణ తో గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. 100 మీటర్ల మువ్వన్నెల జెండా ప్రత్యేకంగా చూపరులను ఆకర్షణీమై నిలిచింది. కరస్పాండెంట్ మాట్లాడుతూ స్వాతంత్ర్యా పోరాటంలో ఎంతో మంది మహనుభావులు అమరులు అయ్యారని, వారి సేవలను ఎప్పటికీ గుర్తుకు పెట్టు కోవాలన్నారు . దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దేశ ప్రతిష్టను గొప్పగా కీర్తిస్తూ అజాధి కా అమృత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించమని ప్రతి ఒక్క భారతీయుడు వారి ఇంటి పైన మువ్వన్నెల జెండా ఎగరేసి దేశ భక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ మైనుద్దీన్ ఉపాధ్యాయులు బిమేష్ ,జయలక్ష్మి, ఈరన్న, రాజా, విరుపక్షి, శిరీష, ముంతాజ్,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

గుంటూరు గుంటూరు పోలీసులు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్టు చేసారు. కేసు వివరాలు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ మీడియాకు వెల్లడించారు. గుంటూరు టౌన్లో వరుస దొంగ తనాలతో దొంగల ముఠా బెంబేలెత్తించింది. ఉత్తర ప్రదేశ్ నుంచి గుంటూరు వచ్చి దొంగతనాలకు పాల్పడ్డారు. పగలు దుప్పట్లు అమ్ముతున్నట్లు నటిస్తూ తాళాలు వేసీన ఇళ్ళను టార్గెట్ చేశారు. గ్యాంగులో ముగ్గురును అదుపులో తీసుకున్నాం. తెలంగాణాలో వీరిపై పలు కేసులు ఉన్నాయి. గుంటూరు టౌన్లో వీరిపై ఎనిమిది కేసులున్నాయి. అన్ని కేసులు తాళాలు వేసిన ఇంటిని టార్గె?ట్ చేసినవే.. నిందితులనుంచి నుంచి రూ.7.8 లక్షల విలువైన చోరీ సొత్తును, రూ.1.2 లక్షల నగదు.స్వాదీనం చేసుకున్నామని అన్నారు.

# ఆదిశంకర కళాశాల మినిస్టర్ ప్రోగ్రాం

నెల్లూరు ఇంజనీరింగ్ పట్టాలు పొందినవారు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ప్రయత్నించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు . గూడూరు పట్టణ పరిధిలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 6 వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న 6 వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి వేద పండితుల ఆశీర్వాదంతో కళాశాల యాజమాన్యం పూర్ణకుంభ స్వాగతం పలికారు . అనంతరం డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పట్టాలు అందజేశారు . అదేవిధంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు . ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకొని కన్న తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు . గూడూరు ఎమ్మెల్యే వర ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో సుఖపడతానని తన వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు . విద్యను అభ్యసించేందుకు పేదరికం అడ్డురాదని తానుకూడా పేదరికంలో పుట్టి కష్టపడి చదువుకుని దేశ అత్యున్నత చదువు అయినటువంటి ఐఏఎస్ పూర్తిచేసి ప్రజలకు చేరువై సేవచేసే అవకాశం కలిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మల్టీ నేషనల్ కంపెనీలకు చెందిన అతిథులు వెంకట్ , వినయ్ కుమార్ , జాషువా డేవిడ్ , విద్యాసంస్థల చైర్మన్ అనూష , దిలీప్ , కళాశాల డైరెక్టర్ మోహన్ , ప్రిన్సిపాల్ లోకనాథ్ , వివిధ శాఖల హెచ్ ఓ డి లు , ఏవో రామయ్య , కళాశాల అధ్యాపకులు , సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## రైల్వే కోడూరు లో ఆజాదిక అమృత్ మహోత్సవ్

రైల్వే కోడూరు విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి ,వైసీపీ నాయకులు నాగేంద్ర ముందల ఆంధ్ర హాస్పిటల్ ఎంపిటిసి మల్లికార్జున వైసిపి నాయకులు శంకర భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు పట్టణంలో ఆజాదిక అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజానాట్యమండలి ఏరియా మహాసభలు విజయవంతం

బద్వేలు బద్వేలు జె.వి భవనంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బద్వేల్ నియోజకవర్గం లోని సకల కళాకారులను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కొరకు ఏపీ ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని, స్వాతంత్ర పోరాటంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కీలక భూమి క పోషించిందని అలాంటి ప్రజానాట్య మండలి బద్వేల్ లో జరపడం ఆనందదాయకమని ఆయన అన్నారు. బద్వేల్ నియోజకవర్గం కలలు కళాకారులకు పుట్టినిల్లని ఎంతోమంది కళాకారులను అందించిన ఘనత ఉందని, కావున బద్వేల్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్క కళాకారుడు ఈ సంఘం ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం కొరకు అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. తర్వాత నూతన ఏరియా సమితి, పట్టణ సమితి ని ఎన్నుకోవడం జరిగింది. ఏరియా కార్యదర్శిగా పి వెంకటరమణ, అధ్యక్షుడిగా ఏసురత్నం, గౌరవాధ్యక్షుడుగా ఎన్ నాగేశం, ఉపాధ్యక్షులు మనోహర్ ప్రసాద్ రావు చిన్నప్ప ,రవి, నాగభూషణం. సహాయ కార్యదర్శులుగా ఐవారయ్య, వెంకటయ్య ,శ్రీనివాస్ వర్మ, కిరణ్ మరియు ఐదు మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నాడు. తర్వాత బద్వేల్ పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షుడిగా పి బాలు,పట్టణ కార్యదర్శిగా మనోహర్ ,అధ్యక్షుడిగా చెన్నయ్య, కోశాధికారిగా స్రవంతి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, రవి ,నాగభూషణం , నగేశం, గురుమూర్తి. సహాయ కార్యదర్శులుగా సత్యం సుధాకర్ మేరీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

కౌతాళం పేదప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ గౌరవ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారని ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలో గుడి కంబలి గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే. వైసీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి, దేశాయి కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా అర్హులైన వారందరికీ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. వాస్తవాలను ఎవ్వరూ కప్పిపుచ్చలేరన్నారు. ప్రజలకు మంచి చేసున్నాం కాబట్టే తమకు ప్రతి గడపలో ప్రజల నుంచి ఆత్మీయ స్వాగతం లభిస్తుందన్నారు. సాంకేతిక కారణాలు మినహా ఎక్కడా కూడా అర్హత ఉండి.. మాకు ఫలానా సంక్షేమ పథకం రాలేదు...అనే వారే లేరన్నారు. పథకాల వర్తింపులో ఎటువంటి పక్షపాతం లేదు కాబట్టే నేడు ప్రజలు మమ్మల్ని ఆదరిస్తున్నారన్నారు..గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రహదారులు, డ్రెయిన్లు, సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లు, నాడు-నేడు కింద పాఠశాలల భవనాలు నిర్మించామన్నారు. అభివృద్ధిని ఎవ్వరూ ఒక్కరోజులో చేయలేరన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, చేసే పనులు చేస్తూ ఉంటామని, మళ్ళీ కొత్త సమస్యలు వస్తూ ఉంటాయని, వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు,సర్పంచులు, ఎంపిటిసిలు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం లో మంత్రి వనిత పర్యటన

పిఠాపురంపేద,బడుగు,బలహీన వర్గ ప్రజల అభ్యున్నతికి బాబూ జగ్&ఝవన్ రామ్,డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ వారి జీవితాలను త్యాగంచేసి మహనీయులుగా నిలిచారని,వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర హోం శాఖామంత్రి తానేటి వనిత పేర్కొన్నారు.పిఠాపురం నియోజకవర్గంలో హోంమంత్రి వనిత సుడిగాలి పర్యటన చేశారు.ఇందులో భాగంగా పిఠాపురం పట్టణంలో ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేశారు.హోంమంత్రి తానేటి వనితకు పిఠాపురం పట్టణంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,దళిత నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు.ముందుగా స్థానిక వన్ వే రోడ్లోగల చెరుకుల కాలువపై సుమారు 65 లక్షల రూపాయలతో చేపట్టే వంతెన నిర్మాణానికి హోం శాఖామంత్రి తానేటి వనిత,కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్ శంకుస్థాపన చేసి,శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరం 9వ వార్డు ఇందిరానగర్లో నూతనంగా నిర్మించిన జగనన్న ఇళ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

### నదిచాగి లో 75 అడుగుల భారీ మువ్వన్నెల జండా

కౌతాళం కౌతాళం మండలం నదిచాగి గ్రామంలో శ్రీ తోంటదార్య స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సిద్ధలింగ మహా స్వాములవారి చేతులమీదుగా ఆజాది కా అమృత్ మహోత్సవం మూడు రోజుల విశేష కార్యక్రమంలో భాగంగా 13-082022 శనివారం మండల పరిషత్ కన్నడ ప్రాథమిక పాఠశాల ముఖ్యోపధ్యాయులు,శిక్షకుల సమక్షంలో విద్యార్థులతో గ్రామ ప్రధాన కూడలిలో 75 అడుగుల జండా ప్రదర్శన, నృత్య ప్రదర్శన,ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,14-08-2022 ఆదివారం ఉదయం 75 అడుగుల జండా ప్రదర్శన గ్రామంలోని ప్రతి వీదిలో ర్యాలీ ప్రదర్శన, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు.

# బిజెపి కబంధ హస్తాల నుండి దేశ స్వాతంత్ర్యాన్ని, ప్రజా స్వామ్యాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుం దాం




కర్నూలు ఆగష్టు 13 ( విభారె) –: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్యాన్ని , ప్రజాస్వా మ్యాన్ని,లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో శనివారం కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తాలో సి.పి.యం జిల్లా నాయకులు పి.ఎస్.రా ధాకృష్ణ బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఆ బైక్ ర్యాలీ ఆర్.ఎస్. రోడ్డు, కొండారెడ్డి బురుజు, ఓల్డ్ సిటీ, ఉస్మా నియా కాలేజ్, పెద్ద పార్కు, రాజ్ విహార్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు గల గాంధీ విగ్రహం ముందు సిపిఎం జిల్లా నాయకులు పి.ఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా నాయకులు నారాయణ, అంజిబాబు, ఆనంద్ బాబు, నగర కార్యదర్శి టి.రాముడు, ఓల్డ్ సిటీ నాయకులు విజయ్ తదితరులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ స్వాతంత్ర్యంపై వల్లమాలిన ప్రేమ కనపరుస్తున్నారని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండుగలాగా ఇంటింటి పైన జెండా ఎగరవే యాలని పిలుపు ఇచ్చారనీ ఆ పిలుపు ఇచ్చే అర్హత నరేంద్ర మోడీ కి , ఆయన పార్టీకి లేదని వారు విమర్శించారు. ఎందుకంటే స్వాతంత్ర ఉ ద్యమంలో బ్రిటిష్ వాళ్లకు అండగా నిలిచి చాలామంది స్వాతంత్ర పోరాటయోధులను బలి కొనడానికి ఆ పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభ కృషి చేసిందని వారు విమర్శించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల యొక్క హక్కులను, స్వేచ్ఛను కాలరాస్తూ, ఈ దేశ సంపదను కొంతమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని వారు తెలిపారు. దేశ సంపదను అమ్మేవాళ్ళు దేశభక్తులు ఎలా అవుతారని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబె డుతూ, చివరికి వ్యవసాయ రంగాన్ని కూడా వారికే కట్టబెట్టాలని , మూడు వ్యవసాయ నల్ల చట్టాలను బిజెపి ప్రభుత్వం తెచ్చిందని వారు విమర్శించారు. వాటికి వ్యతిరేకంగా సంవత్సరం కాలం పాటు లక్షలాది మంది రైతులు మొక్కవోని దీక్షతో పోరాడి ఆ చట్టాలు రద్దు చేయించుకున్నారని

### బైక్ ర్యాలీలో సీపీఎం నాయకుల పిలుపు

వారు తెలిపారు. పెట్రోలు , డీజిల్ , వంట గ్యాస్ , తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచి , ప్రజల పైన విపరీతమైన భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నదనీ వారు ఘాటుగా విమర్శించారు. బ్రిటిష్ హయంలోనే కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసే నాలుగు కోడ్ లు తెచ్చిందని , దీనివల్ల కార్మిక హక్కులు కాల రాయబడి కార్పొరేట్ శక్తులు , శ్రమను దోచుకోవడానికి అవకాశం కల్పించాలని వారు విమర్శించారు. మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలను సృష్టిస్తూ దేశవ్యాప్తంగా మత ఘర్షణలకు పూనుకుంటుందని, మైనార్టీల పైన, దళితుల పైన, రచయితలు పైన, జర్నలిస్టుల పైన, అభ్యుదయ శక్తుల పైన దాడులు చేస్తూ భయభ్రాంతులను సృష్టించే ప్రయత్నం చేస్తోందని , ఇలాంటి చర్యలను లౌకిక శక్తులు తిప్పి కొట్టాలని , అదే నిజమైన దేశభక్తి అని వారు పిలుపునిచ్చారు.

# అలరించిన శ్రీ లక్ష్మి క్రేడో పాఠశాల విద్యార్థులు



కర్నూలు ఆగష్టు 13 –: శనివారం ఆజాద్ కా అమ్రిత్ మహోత్సవ్ 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా తాండ్రపాడు లో గల ' శ్రీ లక్ష్మీ క్రేడో స్కూల్ ' లో ప్రిన్సిపాల్ టి. శ్రావ్య లక్ష్మి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 75 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు 75 ఆకారంతో పాటు క్రేడో పేరు ఆకారంలో కూర్చొని అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రతి సంవత్సరం మా విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆటలపాటలతో నిర్వహిస్తామని చదువుతోపాటు ఉ అన్నిరంగాల్లో విద్యార్థులు అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తామని శ్రావ్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో లో ఉపాధ్యాయ బృందం , ఇతర సిబ్బంది తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భర్త చనిపోయిన మహిళలకు పెన్షన్ ఇవ్వడం లోను వివక్ష నేనా



కర్నూలు ఆగష్టు 13 ( విభారె) –: దళిత వాడల సమస్యలపై గత వారం రోజులుగా కేవీపీఎస్ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే కర్నూలు నగరంలోని బాబూజీ నగర్ లో శనివారం ప్రతి దళిత కుటుంబాన్ని కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నామని కెవిపిఎస్ నగర కార్యదర్శి ఆంధ్ర గురుస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని దళితులు నివసించే ఏ వాడ చూసిన, సమస్యలకు నిలయాలు గానే ఉన్నాయన్నారు. అధికారులు దళితవాడల సమస్యల పరిష్కారంలో మాత్రమే కాక, దళిత వితంతు మహిళలకు పెన్షన్లు ఇవ్వడంలోనూ వివక్ష నే పాటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క బాపూజీ నగర్ లోనే 30 మంది దళిత మహిళలు భర్తలను కోల్పోయి ఎలాంటి ఆధారం లేక పెన్షన్ కోసం దరఖాస్తు

### బాబూజి నగర్ సమస్యలను పరిష్కరించండి–: ఆంధ్ర గురుస్వామికెవిపిఎస్ నగర కార్యదర్శి

చేసుకుంటే ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు కాలేదన్నారు. బి మాతమ్మ అనే దళిత మహిళ ఫిబ్రవరి 22న తన భర్త చనిపోతే అప్పటినుండి ఇప్పటివరకు తన పెన్షన్ కోసం సచివాలయం చుట్టూ తిరుగుతూనే ఉ ఒదన్నారు. వీధిలో ఎవరైనా చనిపోయినా సాంప్రదాయంగా హంద్రీ వైపు పోయి కార్యక్రమాలు ముగించుకునేవారని, ఏళ్ల తరబడి ఉపాసంపల్లె ఏరియాలో పోయేందుకు సరైన రాస్తా లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. సిమెంటు బెడ్ తో పాటు మెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఉస్మానియా కాలేజ్ నుండి బాపూజీ నగర్ మీదుగా వెళ్లే ప్రధాన రహదారి వద్ద చెత్త వేయరాదు వేస్తే 1000/– రూపాయలు జరిమానా అన్న బోర్డు దిష్టిబొమ్మలాగా వేలాడుతుంటుందని, కానీ అక్కడ చెత్తను వేయడాన్ని మాత్రం నివారించలేక పోతున్నారన్నారు. దళిత వాడనంతటికీ కలిపి ఒక కమ్యూనిటీ హాల్ ఉన్నప్పటికీ, అందులో టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు లేక కొంతమేరకే ఉపయోగపడుతోందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా కమ్యూనిటీ హాల్లో వసతులను మెరుగుపరిచి వార్డు ప్రజానీకానికి ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. లేనిచో దళితులందరినీ కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సర్వే కార్యక్రమంలో కెవిపిఎస్ వార్డు నాయకులు జి ఉమ, డి గీత, యం పావని పాల్గొన్నారు.

### ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లోభాగంగా 75 వసంతాలు ఆకారంలో భాష్యం ఇంగ్లీషు మీడియం విద్యార్థులు



ఎమ్మిగనూరు ఆగష్టు 13 ( విభారె) –ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఆజాద్ కా అమృత్ మహోత్సవం లో బాగంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో హర్ గర్ ఆజాద్ కా అమృత్ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులు మాచాని కవిత మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని స్కూలు విద్యార్థులు 75 వసంతాల ఆకారంలో కూర్చొని తమదేశభక్తిని చాటుకున్నారని అన్నారు. ఎందరో మహానుభావుల పోరాట త్యాగాల ఫలితమే నేడు మనం దేశ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసుకోవాలని కోరారు. అలాగే భారతమాత బిడ్డలుగా మనం మన ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకం ఎగురవేసి మన దేశభక్తిని ఎల్లలు దాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బృందం సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగశౌర్య కు మంచి డేట్ దొరికినట్లేనా..?



యంగ్ హీరో నాగశౌర్య హీరోగా నటించిన తాజా చిత్రం "కృష్ణ బ్రింద విహారి". 'అలా ఎలా' ఫేమ్ అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. శౌర్య హోమ్ ప్రొడక్షన్ ఐరా క్రియేషన్స్ బ్యానర్ లో రూపొందిస్తున్నారు. ఇదొక న్యూ ఏజ్ యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్టైనర్. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ లభించింది. రొమాన్స్ తో పాటు కామెడీ ప్రధానంగా ఈ సినిమా ఉంటుందని అర్థమవుతుంది. అప్పుడెప్పుడో రిలీజ్ కావాల్సిన 'కృష్ణ బ్రింద విహారి' సినిమా ఆలస్యమవుతూ వస్తోంది. పాండమిక్ తర్వాత ఏప్రిల్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని మేకర్స్ ముందుగా ప్రకటించారు. ఆ తర్వాత మే 20న వస్తామని అన్నారు. అయితే పెద్ద సినిమాల కారణంగా నాగశౌర్య రెండుసార్లూ తన చిత్రాన్ని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో చిన్న మీడియం రేంజ్ సినిమాలన్నీ థియేటర్లలోకి వచ్చేయడంతో.. కృష్ణ బ్రింద కూడా రిలీజ్ అవుతుందని అందరూ అనుకున్నారు. కానీ సరైన విడుదల తేదీ దొరక్కపోవడం.. జనాలు థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తి కనబరచకపోవడంతో మేకర్స్ వేచి చేసారనే టాక్ ఉంది. కంటెంట్ ఉన్న సినిమాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుందని లాస్ట్ ఫ్రైడే ప్రూవ్ చేయడంతో.. శౌర్య చిత్రాన్ని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం "కృష్ణ బ్రింద విహారి" చిత్రాన్ని సెప్టెంబర్ 23న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా.. వీలైనంత త్వరగా పూర్తి చేసి సినిమాని రిలీజ్ కు రెడీ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదలను అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి. ఇకపోతే నాగశౌర్య ఈ సినిమాలో బ్రాహ్మణ యువకుడిగా కనిపించనుండగా.. యంగ్ బ్యూటీ షిర్లీ సెటియా హీరోయిన్ గా నటించింది. రాధిక శరత్ కుమార్ కీలక పాత్ర పోషించింది. వెన్నెల కిషోర్ – రాహుల్ రామకృష్ణ – సత్య – బ్రహ్మాజీ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు.శంకర్ ప్రసాద్ మల్పూరి సమర్పణలో ఉషా మల్పూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహతి స్వర సాగర్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు మంచి బజ్ ని క్రియేట్ చేసాయి. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ అందించగా.. తమ్మిరాజు ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. గతేడాది 'లక్ష్య' 'వరుడు కావలెను' వంటి సినిమాలతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన నాగశౌర్య.. "కృష్ణ బ్రింద విహారి" చిత్రంతో సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. మరి బాక్సాఫీస్ వద్ద ఏం జరుగుతుందో చూడాలి.




# శివగామి చీరపై అరేబియా గాలి దాడి!

చీర..రవిక అందం గురించి మాటల్లో చెప్పడం సాధ్యపడదు. ఆ అందాన్ని వర్ణించడం కోసం కవులు దిగి రావాల్సిందే. చీర అందం..ఔన్నత్యం అంత గొప్పవి మరి. చీరలో ఉన్న సౌకర్యం మరే వస్త్రంలో దొరకదంటారు మహిళా మణులు. కానీ అదే చీర ఒక్కోసారి వాతావరణం అనుకూలించకపోతే అంతే చికాకు పుట్టిస్తుందంటారు. తాజాగా అదే సన్నివేశాన్ని ఎదుర్కొన్నారు నటి రమ్యకృష్ణ. ప్రస్తుతం ఆమె పూరి కనెక్ట్స్ టీమ్ తో కలిసి 'లైగర్' ప్రమోషన్ లో బిజీగా ఉన్నారు. దీనిలో భాగంగా లైగర్ టీమ్ అంతా ఉత్తరాది రాష్ట్రాల్ని చుట్టేస్తుంది. తాజాగా ముంబై ఈవెంట్ కోసం రమ్యకృష్ణ కూడా హాజరయ్యారు. .జుహూ లోని బీచ్ కి ఎదురుగా ఉన్న లగ్జరీయస్ హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి విజయ్ ..అనన్య పాండేతో పాటు రమ్యకృష్ణ కూడా హాజరయ్యారు. సరిగ్గా ఫోటో సెషన్ టైమ్ లో బీచ్ నుంచి గాలి ఒక్కసారిగా నటీనటులపై దాడి చేసింది. అరేబీయా సముద్రం నుచి వేగంగా బలమైన గాలి వీడయంతో అంతా ఇబ్బంది పడ్డారు. ఆ గాలి చూసి ఎక్కడకి ఎగిరిపోతారో? అన్న సందేహం రాకమానదు. సరిగ్గా ఇక్కడే రమ్యకృష్ణని సారీ బాగా ఇబ్బంది పెట్టింది. చీర కొంగు గాలికి భుజంపై సరిగ్గా నిలబడేది కాదు. నలువైవపులా గాలి వీయడంతో అటు ఇటూగా పడిపోయేది. దాన్ని సర్దుకోవడానికి రమ్యకృష్ణ ఇబ్బంది పడింది. మరోవైపు హెయిర్ కి ఎలాంటి రబ్బర్ బ్యాండ్ లేకుండా ఫ్రీ గా వదిలేడయడంతో కురలన్నీ ముఖం మీద పడిపోయేవి. ఓవైపు చీర కొంగు..మరోవైపు కురులు సర్దుకోవడానికి రెండు చేతులు సరిపోలేదు. ఆ పక్కనే ఉ న్నా? విజయ్ సేతుపతి..అనన్య పాండే కూడా గాలి బలంగా వీయడంతో వాళ్లు ఇబ్బంది పడ్డారు. దీంతో కాసేపటికి ఫోటో సెషన్ ముగించుకుని అక్కడ నుంచి హోటల్ గదిలోకి వెళ్లిపోయారు. 'లైగర్' లో రమ్యకృష్ణ పవర్ ఫుల్ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. దాదాపు 'బాహుబలి' లో శివగామి పాత్ర తర్వాత అంత పవర్ ఫుల్ మామ్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.



# నవయవ్వనం కావాలంటే ఎండుద్రాక్ష తినాల్సిందే!



ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మంచి పోషకాలు ఉన్న ఆహార పదార్థాల్లో ఎండు ద్రాక్షలు ఒకటి. ఎండు ద్రాక్షల్లో అధిక స్థాయిల్లో ఐరన్ ఉంటుంది. ఆహార పదార్థాల్లో ముఖ్యంగా స్వీట్లలో వీటి వాడకం ఎక్కువగా ఉంటుంది. ఎండు ద్రాక్షలు కేవలం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రధాయినిగా కూడా వాడతారు. ఎండుద్రాక్షలు రోజంతా త్వరగా మరియు సరళమైన చిరుతిండిని తయారు చేస్తాయి. ప్రజలు వాటిని పెరుగు లేదా తృణధాన్యాల కోసం అగ్రగామిగా ఉపయోగించవచ్చు. వాటిని కాల్చిన వస్తువులు, ట్రయిల్ మిక్స్ మరియు గ్రానోలా వంటి అనేక ఇతర ఉత్పత్తులలో కూడా చేర్చవచ్చు. ఎండుద్రాక్ష వల్ల లాభాలు:జీర్ణక్రియలో సహాయం:ఎండుద్రాక్ష జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఎండుద్రాక్షలో ఉపయోగకరమైన కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని మలానికి అందిస్తాయి మరియు పేగుల ద్వారా సులభంగా వెళ్ళడానికి సహాయపడతాయి. .రక్తహీనతను నివారిస్తాయి:రక్తహీనతను నివారించడంలో ఎండుద్రాక్ష ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడానికి మరియు శరీరమంతా ఆక్సిజన్‌ను తీసుకువెళ్లడానికి అవసరమైన ఐరన్, కాపర్ మరియు విటమిన్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఎసిడిటీని నివారిస్తుంది:ఎండుద్రాక్షలో ఐరన్, కాపర్, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి ప్రయోజనకరమైన ఖనిజాలు గణనీయమైన మొత్తంలో ఉంటాయి. ఇవి జూఉఊ స్కేల్‌లోని ఆల్కలీన్ లేదా ప్రాథమిక ఖనిజాలు మరియు కడుపులో ఆమ్లత స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాద కారకాలు తగ్గిస్తాయి:ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తినడం వల్ల ఇతర స్నాక్స్‌తో పోల్చినప్పుడు రక్తపోటు రేటు వంటి హృదయనాళ ప్రమాద కారకాలను తగ్గించవచ్చు. ఎందుకంటే ఎండుద్రాక్ష తక్కువ సోడియం ఆహారం, ఇందులో పొటాషియం యొక్క మంచి మూలం కూడా ఉంటుంది. ఇది రక్త నాళాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది:ఎండుద్రాక్ష యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలకు కూడా మంచి మూలం. ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు చాలా అవసరం. ఎందుకంటే అవి శరీరాన్ని ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించగలవు. ఆక్సీకరణ నష్టం మరియు ఫ్రీ రాడికల్స్ అనేక రకాల క్యాన్సర్, కణితి పెరుగుదల మరియు వృద్ధాప్యంలో ప్రమాద కారకాలు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది:ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు కళ్లలోని కణాలను ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి కాపాడతాయి. ఇది వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత మరియు కంటిశుక్లం వంటి కంటి రుగ్మతల నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వృద్ధాప్య కణాల నుండి నష్టాన్ని నిరోధించవచ్చు. ఎండుద్రాక్షలో విటమిన్ సి, సెలీనియం మరియు జింక్ వంటి విలువైన పోషకాలు కూడా ఉన్నాయి. ఈ పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్ల కలయిక మంచి చర్మ ఆరోగ్యాన్ని సృష్టించడంపై దృష్టి సారించే ఆహారంలో సహాయకరంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది:స్నాక్స్ తినడంతో పోలిస్తే, క్రమం తప్పకుండా ఎండుద్రాక్ష తినడం ఒక వ్యక్తి యొక్క రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. తాజా పండ్ల కంటే ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో చక్కెరలు ఉన్నప్పటికీ, ప్రాసెస్ చేసిన స్నాక్స్‌తో పోలిస్తే ఎండుద్రాక్ష తీసుకోవడం హిమోగ్లోబిన్ జీ1ఇ తగ్గుతుంది

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**